మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 05-08-2025 | సంపుటి : 14 | సంచిక :60 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Tuesday | 05-08-2025 | Volume :14 | Issue:60 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066



# అవినీతి, ఆశ్రిత పక్షపాతంతోనే ప్రాజెక్ట్ నిర్మాణం

హైదరాబాద్, ఆగస్ట్ 04: అవినీతి, ఆశ్రిత పక్షపాతంతోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మూడేళ్లలోనే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లలో సైతం పగుళ్లు వచ్చాయన్నారు. రీ డిజైనింగ్ పేరుతో ప్రాజెక్ట్ నిర్మాణాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో కేబినెట్ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సైతం లోపాలున్నాయని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిందని వివరించారు. వీటిలో ప్లానింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలున్నాయని తేలిందని చెప్పారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ ప్రాజెక్టల నిర్మాణంపై విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో స్పష్టం చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు సహా అనేక మందిని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించిందని తెలిపారు.16 నెలల విచారణ అనంతరం 665పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేశారని చెప్పారు. ఈ కమిషన్ రిపోర్ట్‌పై అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేశామన్నారు. ఊరు,పేరుతోపాటు చివరకు అంచనాలు సైతం మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని స్పష్టం చేశారు. ఆ క్రమంలో అన్ని పార్టీల అభిప్రాయాలు, సూచనలు సైతం తీసుకుంటామని పేర్కొన్నారు.

అసెంబ్లీలో చర్చించిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రజా ప్రతినిధులకు ఈ కమిషన్ నివేదిక అందజేస్తామన్నారు. అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్ప వచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# అరెస్ట్ చేయొచ్చు..



సిద్దిపేట, ఆగస్టు 04: సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో మెదక్ జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను

2లో

# కవితకు షాక్ ఇచ్చిన కోర్టు



హైదరాబాద్, ఆగస్ట్ 04: ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ

2లో

# కేసీఆర్‌కు బిగ్ షాక్..



హైదరాబాద్, ఆగస్టు 4: బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. గువ్వల బాలరాజుతో పాటు మరో ఇద్దరు రాజీనామా చేశారు. తమ రాజీనామా లేఖను కేసీఆర్ కు పంపించారు. గువ్వల బాలరాజు బీజేపీలో ఈ నెల 9న చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడితో టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం.మరోవైపు ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం అసెంబ్లీ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు మరోసారి రాజీనామా బాట పట్టారు. తాజాగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలో అబ్రహం కూడా కాషాయ జెండా కప్పుకోనున్నట్లు సమాచారం. నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నతో చెప్పారు. ఏ పార్టీలో చేరుతాననే దానిపై క్లారిటీ ఇస్తానని అన్నారు. అయితే జనార్ధన్ రెడ్డి కూడాకమలం పార్టీలో చేరుతారనే టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఒకవైపు కూతురు ఎమ్మెల్సీ కవితతో రాజకీయ పంచాయతీ.. మరోవైపు పార్టీ నేతల ఫిరాయింపులతో ఇక్కట్లు పడుతున్న కేసీఆర్ కు ఇది భారీ ఎదురుదెబ్బ అని చెప్పాలి. రాజీనామాలపై బీఆర్ఎస్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ములుగు అభివృద్ధికి అటవి శాఖ గ్రీన్ సిగ్నల్



ములుగు, ఆగస్టు 4: తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుధీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడిందిజిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల.. దుబ్బగూడెం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో ఎంతోమంది గిరిజన ప్రజలకు వైద్యం దొరుకుతుందని ఆమె సభకు వివరించారు. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు చెప్పుకొచ్చారు.తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు నిర్ణయంతో మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తనకు మద్దుతు తెలిపిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు కృతజ్ఞతలు

2లో

# రాష్ట్రపతితో మోదీ, అమిత్‌షా సమావేశం



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించనున్నారనే ప్రచారం ఒక్కసారిగా ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారంనాడు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో సమావేశమయ్యారు. రాష్ట్రపతి భవన్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ధ్రువీకరించింది. అయితే ఈ సమావేశాల వెనుక కారణం ఏమిటనేది మాత్రం స్పష్టం చేయలేదు. అమిత్‌షా తన కసరత్తులో భాగంగా పలువురు బీజేపీ నేతలు, అప్పటి జమ్మూకశ్మీర్ రాష్ట్ర బీజేపీ చీఫ్‌లతో సమావేశమైనట్టు కూడా చెబుతున్నారు. ప్రధానమంత్రి మోదీ సైతం మంగళవారంనాడు ఎన్డీయే ఎంపీలతో కీలక సమావేశం జరుపనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 5న 370వ అధికరణ రద్దు యానివర్శిరీ కావడంతో ఆరోజు కీలక ప్రకటన ఏదో ఉండవచ్చుని, ముందస్తు కసరత్తులో భాగంగానే కీలక సమావేశాలు జరుగుతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. కాగా, ఈనెల మొదటి రెండు రోజుల్లో జమ్మూకశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్ సత్ పాల్ శర్మ, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తాలతో అమిత్‌షా సమావేశమయ్యారు. ఆల్ జమ్మూ అండ్ కశ్మీర్ షియా అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ రజా అన్సారి సైతం సోమవారంనాడు అమిత్‌షాతో సమావేశమయ్యారు.

ఢిల్లీలో వరుస సమావేశాల నేపథ్యంలో ఆగస్టు 5న కీలక ప్రకటన వెలువడే అవకాశాలపై సోషల్ మీడియాలోనూ చర్చ జరుగుతోంది. దీనిపై రిటైర్డ్ ఆర్మీ అధికారి, రచయిత కన్వల్ జీత్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, కశ్మీర్‌లో శాంతి కోసం ఎన్నో విలువైన ప్రాణాలను కోల్పోయామని, ఆ కారణంగా

2లో

# జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ కన్నుమూత..



జార?ండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకుడు, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ సోమవారం ఉదయం న్యూఢిల్లీలో కన్నుమూశారు. 81 ఏళ్ల శిబు సోరెన్ చాలా కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం పరిస్థితి విషమించడంతో ఢిల్లీలోని గంగారం ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.. కొంతకాలంగా శిబు సోరెన్ కిడ్నీసంబంధ సమస్యతోపాటు.. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. జార?ండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన శిబుసోరెన్.. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు.మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ ఈరోజు ఉదయం 8:48 గంటలకు కన్నుమూశారు. ఆయనను గంగారాం ఆసుపత్రిలోని నెఫ్రోడ్ విభాగంలో చేర్చారు. ఆయనకు మూత్రపిండాల సంబంధిత సమస్యలు ఉన్నాయి. దీనితో పాటు, ఆయన శరీరంలో మరికొన్ని సమస్యలు ఉన్నాయని వైద్యులు తెలిపారు.జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, జార?ండ్ ముఖ్యమంత్రి, ఆయన కుమారుడు

2లో

# అరెస్ట్ చేయొచ్చు.. కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో ఈ రోజు.. అంటే సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది.

ఈ నేపథ్యంలో కేసీఆర్ పార్టీ అగ్రనేతలో సమావేశమయ్యారు. దాదాపు ఆరు గంటలుగా ఈ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి కేటీఆర్, హరీష్ రావు, కేటిఆర్, జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డితోపాటు పలువురు పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఇంకోవైపు కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కవితకు షాక్ ఇచ్చిన కోర్టు

తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు.రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయండంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు. ఢిల్లీలో టైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బీసీ బిడ్డలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ దీక్ష విరమించినా.. మళ్లీ సమాలోచనలు చేసి మరో రూపంలో పోరాటం చేస్తామని వెల్లడించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా ఎన్నికలకు వెళ్తే వాటిని ఎలా ఆపాలో తనకు తెలుసునన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా వస్తాయనే నమ్మకం తనకు ఉందని ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత విశ్వాసం వ్యక్తం చేశారు.తెలంగాణలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి.. గవర్నర్ వద్దకు పంపారు. ఈ బిల్లు ఆమోదానికి ఎటువంటి అడ్డంకులు ఎదురు కాకుండా.. సీనియర్ న్యాయవాదుల సలహాను సైతం ఆయన స్వీకరించారు.అనంతరం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఈ బిల్లును పంపారు. అయితే ఈ బిల్లు ఆమోదం కోసం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆగస్ట్ 5వ తేదీన ధర్నా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రంగం సిద్ధం చేసింది. మరోవైపు ఈ బిల్లును ఆమోదించాలంటూ కేంద్రాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆ క్రమంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద సోమవారం 72 గంటల దీక్షను తన అనుచరులతో కవిత చేపట్టారు. అయితే ఈ దీక్షకు హైకోర్టు అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆమె తన దీక్షను విరమించారు.

# ములుగు అభివృద్ధికి అటవి శాఖ గ్రీన్ సిగ్నల్

తెలిపారు. మంత్రిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాల మనసుల్లో నుంచి తుడిచిపెట్టాలేరని సీతక్క ప్రతిఘటించారు.

# జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ కన్నుమూత..

హేమంత్ సోరెన్ గురూజీ మనందరినీ విడిచిపెట్టారంటూ బాధాతప్త హృదయంతో పేర్కొన్నారు. జార?ండ్ ముఖ్యమంత్రి, కుమారుడు హేమంత్ సోరెన్ తన తండ్రి మరణం గురించి ఎక్స్ లో ట్వీట్ చేశారు. “గౌరవనీయులైన దిశోం గురూజీ మనందరినీ విడిచిపెట్టారు. ఈ రోజు నేను శూన్యంలో ఉన్నాను” అంటూ పేర్కొన్నారు.శిబుసోరెన్ జార?ండ్ ముక్తి మోర్చా పార్టీని స్థాపించి ఆయన జార?ండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశారు. దీంతో ఆయన పోరాటం ఫలించింది.. జార?ండ్ రాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఆవర్భవించిన అనంతరం ఆయన మూడు సార్లు జార?ండ్ ముఖ్యమంత్రిగా పని చేశారు.

# రాష్ట్రపతితో మోదీ, అమిత్‌షా సమావేశం

ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని అన్నారు. శాంతి పునరుద్ధరణ ప్రక్రియ కొనసాగుతున్నందున్న పరిస్థితి మొత్తం సానుకూలమయ్యేంత వరకూ వేచిచూడాలని, హడావిడి నిర్ణయం మంచిది కాదని చెప్పారు. రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తారనే బలమైన ఊహాగానాలు వస్తున్న విషయం నిజమేనని జియోపొలిటికల్ విశ్లేషకులు ఆర్తి టికూ సింగ్ అన్నారు. అయితే మరో విచిత్రమైన వాదన కూడా వినిపిస్తోందని, కశ్మీర్, జమ్మూను వేరు చేసి రెండు వేర్వేరు రాష్ట్రాలుగా గుర్తిస్తారనే ప్రచారం ఒకటి ఉందని, అదే జరిగితే ఇంతకంటే వినాశకర పరిణామం మరొకటి ఉండదని వ్యాఖ్యానించారు.

# విద్యుత్ సమస్యల కోసం ప్రత్యేక కోర్టు

### ఘట్కేసర్, పోచారం వినియోగదారులు సద్వినియోగం చేసుకోండి

**ఘట్కేసర్ ఆగస్టు 4 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఏఈ యశ్వంత్ మరియు నారపల్లి మున్సిపాలిటీ ఏ ఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఆగస్టు 5వ తారీఖు ఉదయం 10:30 నుండి 1:00 వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యపై ప్రత్యేక కోర్టు కీసర డివిజన్ ఆవరణ కేకే గార్డెన్స్ ఎదురుగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనకాల శిల్పా నగర్ నాగారం నందు వినియోగదారుల సమస్యలపై పరిష్కారక వేదిక నలుగురు సభ్యులతో నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులు తెల్ల కాగితం పై రాసి వ్యక్తిగతంగా సమర్పించాలని తెలిపారు. విద్యుత్ వినియోగదారు ఫిర్యాదు చేయవలసిన సమస్యలు ( విద్యుత్ సరఫరా లో హెచ్చుతగ్గులు, అంతరాయం , విద్యుత్ మీటర్ సమస్యలు, పేరు బదులు మరియు సర్వీస్ కేటగిరి మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్ఫార్మర్ మార్పిడి, బకాయి చెల్లింపు, ఇతర సమస్య అయిన) విద్యుత్ చట్టం మరియు రెగ్యులేషన్ కమిషన్ ఆదేశానుసారం విచారణ జరిగిన అనంతరం సమస్య పరిష్కరించబడును.

# ఆగస్టు 7న చేయూత వికలాంగుల దివ్యంగుల సన్నాహాక సదస్సును విజయవంతం చేయండి



**నమస్తే హైదరాబాద్ ఆగస్టు 4 :** వైకే విశ్వనాథ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎం ఎస్ పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ జనగాం జిల్లాల ఇన్చార్జి మరియు

కందుకూరి సోమన్న

మాదిగ హనుమకొండ జిల్లా ఇన్చార్జి

ఈనెల 7వ తారీకు హసన్ పర్తి మండలం చింతగట్టులో జరిగే సన్నాహక సదస్సులో ఎం టి ఆర్ వికలాంగుల చేయూత పెన్షన్ దారులు పింఛన్సు పెంచాలని డిమాండ్ చేయడం జరుగుతుంది

ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో 6 గ్యారంటీలలో ఒక్కటైన వికలాంగుల,వృద్ధుల, వితంతువుల,ఒంటరి మహిళల. చేనేత,బీడీ, గీత కార్మికుల పెన్షన్ పెంచుతామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పై పోరాటం చేస్తామని హెచ్చరించారు 4000 పెన్షన్స్ ను 6000 చేస్తామని 2000 పెన్షన్స్ ను 4000 చేస్తామని నమ్మి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొని వస్తే అధికారంలోకి వచ్చిన నెల నుండి పెన్షన్ పెంచి ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న కూడా ఇప్పటికీ ఒక రూపాయి పెన్షన్ పెంచకపోగా నాలుగు నెలల పెన్షన్ నమ్మించి మోసం చేశారని అన్నారు ఈనెల 13వ తారీకున చలో హైదరాబాద్ లక్షలాది మందితో వికలాంగుల

చేయూత పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ పుట్ట ప్రశాంత్ మాదిగ సింగారపు పవన్ మాదిగ చిలక రాజు మాదిగ కొట్టే శంకర్ మాదిగ బొడ్డు ప్రణయ్ మాదిగ నక్క పవన్ మాదిగ బుచ్చి రాములు చిలుక మధుకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి-తహసిల్దార్ హరికిషోర్ శర్మ



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 04)** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని స్థానిక తహసీల్దార్ హరికిషోర్ శర్మ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో ప్రతి సోమవారం మండలంలోని అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రజావాణిలో ఎంపీడీవోకు పించన్‌కు సంబ్యధించిన, తహసీల్దార్‌కు భూ సమస్యకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మారయ్య, ఎంఈవో వాసం ప్రభాకర్, ఏవో కష్ణకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, ఎస్సారెస్పీ ఏఈఈ నవీన్, డాక్టర్ నాగరాజు, అర్అండ్ బి ఏఈఈ ఉదయ్‌కుమార్, మహిళ సమైక్య సీసీ గిరి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకట్ రెడ్డి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 04)** నిరుపేదలకు సొంతింటి కాలను సహకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక్క ఇళ్ల కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ, రైతు బరోసా, ఉచిత విద్యుత్, ఫ్రీ బస్సు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోమిరెడ్డి, లింగమల్లు, ఉప్పలయ్య, నాతి నాగమ్మ, వడ్డే యాదగిరి, ఉప్పలమ్మ, కష్ణమూర్తి, వీరయ్య, లబ్దిదారులు నాతి కరుణ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లీ పాలు బిడ్డకు అమృతం లాంటివి -డాక్టర్ శ్రావణ్ కుమార్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 04)** తల్లీపాలు బిడ్డకు అమృతం లాంటివని పల్లె దావఖాన డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆద్వర్యంలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తల్లీ పాలు బిడ్డకు అమృతం లాంటివని, పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు అందించాలని, ముర్రుపాలల్లో వ్యాది నిరోదక శక్తి అధికంగా ఉంటుందని అన్నారు.తల్లీపాలల్లో అన్ని రకాల పోషకాలు ఉంటాయని, ఆరు నెలల పాటు బిడ్డకు తల్లి పాలు అందించాలని సూచించారు. తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు అందించి, వ్యాదుల భారీన పడకుండా కాపాడుతాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి. సునీత, ఆర్. సుమ, అంగన్‌వాడీ టీచర్లు వడ్లకొండ మంజుల, మేడే సుశీల, ఆయాలు నాగమ్మ, హేమలత, ఆశ కార్యకర్తలు రాథ, అనిత, గర్భిణీలు, బాలింతలు మహేశ్వరి, స్నేహలత, సుధ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లో నెలకొన్న మంచినీటి సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్: ( హెచ్ఎమ్డబ్ల్యూఎస్) జలమండలి కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్లోని వాటర్ సమస్యలపై రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు , హెచ్ఎం డబ్ల్యూ ఎస్ జి ఎం సంతోష్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వాటర్, వాటర్ పొల్యూషన్, లో ప్రెజర్, వాటర్ టైమింగ్ సమస్యలను వారికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా రెండు మూడు రోజులలో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని జిఎం తెలిపారు, కార్యక్రమంలో డీజీఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ రవీందర్, బండారు వెంకటరావు, తాళ్ల మంగా గౌడ్, సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, కల్మకళ్ళ లింగం, పడిగం నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్ ):**ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశంలో సుప్రీంకోర్టు ఆదేశాలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అసెంబ్లీకి వెళ్లారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ ను వారు కోరనున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాలని స్పీకర్ కు విజ్ఞప్తి చేయనున్నారు. స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో గాంధీ విగ్రహానికి లేటర్ అందజేశారు.

# కామారెడ్డి గూడెం పాఠశాలలో 70 మంది విద్యార్థులకు షూ పంపిణీ




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):**దేవరుప్పుల మండల కామారెడ్డి గూడెం గ్రామంలోని సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జనగాం రమేష్ కుమార్ బజాజ్ షూ పంపిణీ చేసి70 మందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజేందర్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి గూడెం పాఠశాలలో 70 మంది విద్యార్థులకు షూ పంపిణీ చేసిన రమేష్ కుమార్ ను పాఠశాల తరపున అభినందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి జీవితంలో రాణించాలని పాఠశాలకు తల్లిదండ్రులు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు లయన్ కృష్ణ జీవన్ బజాజ్, వినోద్ కుమార్, బజాజ్ ఉపాధ్యాయులు, సుల్తాన్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లాపూర్ బోనాల జాతర వేడుకలు

## -పలు పలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్







**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ లో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓల్డ్ మల్లాపూర్ శాంతి యూత్ క్లబ్ ఎస్ వి. శశిధర్ గారి ఆధ్వర్యంలో,మల్లిఖార్జున నగర్ కాలనీలో అసోసియేషన్ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో,అన్నపూర్ణ కాలనీలో మాతా యూత్ అసోసియేషన్ సూర్యా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పలహార బండ్ల ఊరేగింపులు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# వృద్ధురాలు మిస్సింగ్



**పోచారం ఆగస్ట్ 4 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘాట్ కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధి లోనీ ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ లో రాధ (58) మిస్సింగ్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, వివరాల్లోకి వెళ్తే కరణం మాధవి వైఫ్ అఫ్ వెంకట కిషన్ రావు రామంతాపూర్ నివాసి, తన తల్లి కనిపించటం లేదు అని, తన అన్న ఉప్పల్ లోని రామాలయం లో హొమం వెళ్ళి వచ్చేసరికి తన ఇంటిలో సుప్రభాత్ టౌన్షిప్ చౌదరిగూడ లో తన తండ్రి నీ అడగగా, తను చెప్పకుండా వెళ్ళిపోయింది అని అన్నారు, అనంతరం చుట్టూ ప్రకలా వెతకగా, ఎలాటి పలితం లేకపోవడం తో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. పోలీస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నాం అని అన్నారు.

# బాలుని గుర్తిస్తే పోలీసులకు తెలపండి

**పోచారం ఆగస్టు 4 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఐటీ కారిడార్ పోలీస్టేషన్లో ఐదు సంవత్సరాల అబ్బాయి అయ్యప్ప స్వామి టెంపుల్ అన్నోజిగూడ లో ఎవరని ప్రశ్నించగా తన ఊరు సూరారమని, మిగతా వివరాలు చెప్పలేకపోతున్నాడు. కావున ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదు అయిన, పిల్లన్నీ ఎవరైనా గుర్తుపట్టిన వెంటనే పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరని ఎస్ హెచ్ ఓ రాజు తెలిపారు.




# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రత్యేక రైలులో ఢిల్లీకి

## జెండా ఊపి రైలును ప్రారంభించిన మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు







**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ ఈనెల 7న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలును సోమవారం ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి, మాజీ నగర మేయర్ బొంతు రామ్మోహన్ ,మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ తో పాటు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జెండా ఊపి రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ,చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన టిఆర్ఎస్ నేత పిల్లి నాగరాజు

**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాలమేరకు ఉప్పల్ డివిజన్ చెందిన మణి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్ ను ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు చేతుల మీదుగా చెక్ ను మణి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎవరైనా దరఖాస్తు చేసి ఉంటే ఆలస్యమైతే ఎమ్మెల్యే బండారి లక్ష్మిరెడ్డి దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరు చేయిస్తారని పిల్లి నాగరాజు తెలిపారు. ఆపదలో ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకునే వారు తమ దృష్టికి తీసుకువస్తే తగిన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాషపల్లి నిరంజన్ చారి, కడిగే శేఖర్, ఏమండ్ల రామ్ రెడ్డి, బందారం రాఘవేందర్, లింగంపల్లి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్న డెంగ్యూ జ్వరాలు.. ఈ జాగ్రత్తలు పాటించకపోతే ముప్పే!

దోమ కాటువల్ల వచ్చే డెంగ్యూ జ్వరం సోకితే అప్రమత్తత చాలా అవసరం అంటున్నారు నిపుణులు. డెంగ్యూ వ్యక్తులు సరైన వైద్య పరీక్షలు చేయించుకుని, సమయానుకూలంగా చికిత్స తీసుకోవాలని చెబుతున్నారు. డెంగ్యూ జ్వరం ఎడిస్ ఈజిప్టి అనే దోమ కాటు ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ దోమలు ఎక్కువగా ఉదయం, సాయంత్రం సమయంలో దాడి చేస్తాయి. ఈ దోమలు నీరు నిల్వ ఉన్న స్థలం, చెత్త, డ్రైనేజీ ప్రాంతాల్లో ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. డెంగ్యూ జ్వరం సాధారణ జ్వరంతో పాటు తీవ్రమైన డెంగ్యూ హెమరాజిక్ ఫీవర్‌గా మారే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.. ఇది ప్రాణాంతకమవుతుంది కాబట్టి, తగు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచిస్తున్నారు. . డెంగ్యూ జ్వరం సోకిన తర్వాత నాలుగు నుంచి 10 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. ఇందులో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పి, కళ్ల వెనుక నొప్పి, చర్మంపై దద్దుర్లు, వాంతులు, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన డెంగ్యూ హెమరాజిక్ ఫీవర్ (%ఐఎఖీ%)లో ముక్కు, చిగుళ్ల నుంచి రక్తస్రావం, రక్తపోటు తగ్గడం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం వంటివి జరిగి ప్రాణాంతకం కావచ్చు అంటున్నారు వైద్యులు. లక్షణాలు కనిపించిన వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని కోరుతున్నారు.

## మంచినీటి బోరును సద్వినియోగం చేసుకోవాలి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 04)**ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేయించిన మంచినీటి బోరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి రజినీకర్‌రెడ్డి, చిప్పలపల్లి మల్సూర్‌లు అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రజలకు మంచినీటి అందించేందుకు తమ సొంత ఖర్చులతో నూతన బోర్‌ను వేయంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారంలోని ఎస్సీ కాలనీలో మంచి నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో వారికి త్రాగునీరు అందించేందుకు నూతన బోర్‌ను వేయించి మంచి నీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ, జాజుల వీరయ్య, ఆకారపు కిష్టయ్య, కన్నెబోయిన అంజయ్య, చిప్పలపల్లి ఉపేందర్, చంద్రశేఖర్, రాజు, శివ, శ్రీకాంత్, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ,పైప్ లైన్ సమస్యలను పరిష్కరించాలి....

## ప్రజావాణి కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్ధేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం హాఫీజ్ పెట్ లోని జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

## వాణిజ్య శాస్త్రంతో వివిధ ఉపాధి అవకాశాలు ఉన్నాయి

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్




**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వాణిజ్య దినోత్సవం ని ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ వాణిజ్య శాస్త్రంతో వివిధ ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. వాణిజ్య శాస్త్ర సహాచార్యులు డా.చిందం సత్యనారాయణ గారు వాణిజ్య రంగంలో ఉద్గమిస్తున్న ధోరణులను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ కృత్రిమ మేధ ఉపయోగాలను తెలిపారు. అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత వాణిజ్య శాస్త్ర విభాగం విద్యాత్మక కార్యక్రమాలను ప్రశంసించారు. డా.ఎస్ యమునారాణి వాణిజ్యశాస్త్రంలో కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం గురించి ప్రసంగించారు. డా.ఎన్ రాజశ్రీ గారు విధాన నిర్ణయీకరణలో వాణిజ్య రంగం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. జల్దా విశ్వనాథ్ కుమార్ మానవవనరుల/ వ్యవస్థ నిర్వహణ అంశాలను స్పృశించారు. కార్యక్రమంలో స్రవంతి తదితర అధ్యాపకులు, విద్యార్థులు వసీం, శ్రీజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మహంకాళి ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

## పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమం





**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ లోని మహంకాళి ఆలయంలో మహంకాళి సోదరులు ఆలయంలో మహంకాళి మాత వార్షికోత్సవ సందర్భంగా పూర్ణహుతి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక వేడుకలు ముగిశాయి. ఘనంగా నిర్వహించిన వార్షిక వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహంకాళి నరసింహ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఏడు వార్షికోత్సవ వేడుక నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 26 సంవత్సరాలుగా మహంకాళి దేవాలయ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశామని తెలిపారు.

## సాయి నగర్ కాలనీలో పూర్తిస్థాయి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ కు వినతి పత్రం అందజేసిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు



**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్):** సాయి నగర్ కాలనీలో పూర్తిస్థాయిలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నాచారం కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్ కు వినతి పత్రం అందజేశారు.సాయి నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. నాచారం మెయిన్ రోడ్డు నుండి చంద్ర గ్రాండ్ హెూటల్ పక్కనుండి ఇదివరకు ఉన్న ఓపెన్ నాలా గుండా సాయి నగర్ కాలనీ లోనికి వర్షపు నీరు మరియు డ్రైనేజీ నీరు వస్తుంది. ఇందులో సగం కంటే ఎక్కువ శాతం డ్రైనేజీ నిర్మాణం చేయడం జరిగింది. ఇంకా కొంత మిగిలి ఉండడంతో డ్రైనేజీలు నిండి ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నాయని మిగిలిన సుమారు 50 మీటర్లు కూడా డ్రైనేజీ నిర్మించాలని కాలనీ ప్రతినిధులు సోమవారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ జలమండలి డీజీఎం సతీష్ తో మాట్లాడి మిగిలిన డ్రైనేజీ నిర్మించాలని సూచించడం జరిగింది. తప్పకుండా చేస్తానని డీజీఎం హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఎం ఏ. రవూఫ్,జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మధు, కోశాధికారి రాజా, వెంకటేశ్వర్రావు, అక్బర్, నవీన్, సునీల్, రాజు, సుధాకర్, చారీ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగే బీసీ రిజర్వేషన్ మహాధర్నాకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు






**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో రెండు శాతం బీసీ రిజర్వేషన్ కోసం బీసీ దీక్ష మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ హైదరాబాద్ నుండి సోమవారం కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగభూషణం , అడమ్ రాజు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి , గడ్డం రవికుమార్, బరంపేట కృష్ణ , కృష్ణ గౌడ్, సంతోష్ గుప్తా, రాము ఇతర ముఖ్య నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, క్యాబినెట్ నిర్ణయించిన విధంగా బీసీలకు 42% కేంద్ర ప్రభుత్వం అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. 42% బీసీ రిజర్వేషన్ అమలు జరుగుతేనే బీసీలకు సరియైన న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా బీసీ బీసీ వర్గాలన్నీ ముందుకు వచ్చి మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.బీసీల ఆత్మగౌరవం కోసం, రాజకీయ అవకాశాల్లో బిసిలకు న్యాయమైన వాటా కోసం కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు నివ్వాలని కోరారు.

## ఉప్పల్ మాల బస్తీ అభివృద్ధికి రూ. కోటి 22 లక్షల నిధులు మంజూరు

### ౦-కమ్యూనిటీ హాల్, గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితాపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ మాల బస్తీ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.32 లక్షలు, ఎస్సీ, ఎస్టీ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.90 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.
అందులో భాగంగానే ఉప్పల్ మాల బస్తి కమ్యూనిటీ హాల్ మరియు గ్రేవీ యార్డ్ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.
ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు,సంజీవ, వెంకటేష్, రవి,నవీన్,శేఖర్, బాబురావు, రమేష్, హరిబాబు, బాల్‌రాజ్, నర్సింగరావు, పద్మారావు, రాజు, పద్మారావు, బాలు, సంతోష్, శ్రీనివాస్, నరేష్, ప్రభు,వర్ధన్,సుమన్, భాబి, ఎన్ ఎఫ్ సి రాజు కుమార్,హరి కృష్ణ,కృష్ణ,యాదయ్య ,ప్రభాకర్, ప్రశాంత్, భాను, మురళి, అభిలాష్, కన్నయ్య,పాల్గొన్నారు.

# బ్యాంక్ కాలనీలో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్






**ఉప్పల్, ఆగస్టు 4 ( నమస్తే హైదరాబాద్ ):**చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ ట్రేన్ పైప్ లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతూ కాంట్రాక్టర్ పనులలో నాణ్యత పాటించే విధంగా, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగింది.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,శ్యామ్, గడ్డ బాలు ,బంటి గౌడ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు గఫూర్, శ్రీనివాస్ ,సందీప్, రమేష్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ వర్కర్లపై దాడి చేసిన బిజెపి మండల అధ్యక్షులు తోట వినోద్ కుమార్



**నల్గొండ జిల్లా శాలిగౌరారం ఆగస్టు 04** శ్రీదేవి వైన్స్ వర్కర్లపై శాలిగౌరారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తోట వినోద్ కుమార్ మద్యం మత్తులో వైన్స్ లోకి వెళ్లి దాడి చేసి గాయపరిచినట్లు వైన్స్ వర్కర్లు బట్ట చిన్న సైదులు, సాయికుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదులో పేర్కొన్నారు .నానా బూతులు తిడుతూ దాడి చేసి ఇద్దరినీ గాయపరిచాడనీ అతడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...

ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరబోతుంది..

ఇల్లు మంజూరైన లబ్ధిదారులందరూ దసరా, దీపావళి నాటికీ గృహ ప్రవేశం చేయాలి...

లబ్ధిదారులు, దళారులకు డబ్బులు ఇచ్చినట్టు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా...

నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటా..

అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం పార్టీకి, నాకు సమర్థవంతమైన నాయకత్వం కావాలి...

ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు..








**నమస్తే హైదరాబాద్ :** పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో నేడు హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని గంటూరుపల్లె గ్రామంలోనీ అర్హులైన 11 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు....

అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లోకబోయిన జ్యోతి - రాజుకుమార్ ల భూమిపూజ ముగ్గుపోసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులను ఆశీర్వదించి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు....

తదనంతరం శిధిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి నూతన భవనాన్ని మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు...

అదే విధంగా గ్రామంలో త్రాగునీరు సమస్య తీర్చడం కోసం బాల వికాస సంస్థ వారితో మాట్లాడి ఏర్పాటు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:- ....

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు డివిజన్/గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారందరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చునట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలుకు పంపిస్తా అన్నారు.

అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు..

గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పరిపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నానని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు..

పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులందరూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తమ సొంతింటి కలను సహకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారులకు సూచించారు....

నా వర్ధన్నపేట నియోజకవర్గం దళిత నియోజకవర్గం అని అంతా దళితులు, నిరుపేదలు ఉంటారు అని సీఎం రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్లగా వారు సుముఖం వ్యక్తం చేసి



1000 నుంచి 1500 ఇల్లు ఇఇస్తానని హామీ ఇచ్చారు అని అన్నారు..

అలాగే మీకు ఏ సమస్య ఉన్నా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 నంబర్ కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేస్తే సత్వరమే స్పందించి త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు..

ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెసు సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాంరెడ్డి , ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చాణక్యరెడ్డి, మాధవి రెడ్డి మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# యాదవ్ హొటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు....





**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ గోకులనగర్ జంక్షన్ సమీపంలో హాసన్పర్తి మండల పరిధిలోని మడిపెల్లి గ్రామానికి చెందిన గణబోయిన రాజుకుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన యాదవ్ హొటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు...

తొలుత ఎమ్మెల్యే నాగరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన హొటల్ యాజాన్యం...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు హొటల్ యాజమాన్యం గణబోయిన రాజుకుమార్ మరియు కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు....

ఈ సంధ్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రతిభ ఉన్నవాళ్లు ఎవ్వరిధగ్గర చేతులు కట్టుకుని ఉద్యోగం అడగాల్సిన అవసరం లేదన్నారు చిన్న చిన్న చిరు వ్యాపారాలు మొదలుపెట్టి సొంత కాళ్లపై నిలబడి పారిశ్రామిక వెత్తలుగా ఎదిగి నలుగురికి ఉపాధిని ఇవ్వాలని పదిమందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు హొటల్ యాజాన్యం వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలియజేశారు



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరెడ్డి, హాసన్ పర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఆత్మకూరు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తంగెల్లపల్లి తిరుపతి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్ర విజయ్, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి మద్దిరాల గంగాధర్




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు రైతులకిచ్చిన హామీని అమలు చేయడంలో కేంద్రం సహకారంతో రాష్ట్రంనుండి 5వేల రూపాయలు, కేంద్రంనుండి 2 వేల రూపాయలు మొత్తంగా 7 వేల రూపాయలు తొలివిడతగా రైతులకు వారి ఎకౌంట్లో జమ చేయడం హర్షణీయమన్నారు..సంవత్సరానికి 20 వేల రూపాయలను ప్రతి సంవత్సరం రైతులకు వారి ఎకౌంట్లలో జమ చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మరియు తొలివిడతలో 7వేల నగదు జమ అవడం రైతు సోదరులలో సంతోషాన్ని నింపిందని అన్నారు.గత వైసిపి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని.. వైసిపి పాలనలో రైతు ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలోను.. కౌలు రైతు ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉండటం రైతుల పట్ల జగన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని అన్నారు.. రైతు కుటుంబంలో పుట్టిన చంద్రబాబుకు రైతుల కష్టాలు తెలుసునని... అందుకే పెద్ద మొత్తంలో సాయం అందిస్తున్నారని తెలిపారు. అలాగే ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతులు ఖాతాలలో డబ్బులు చేశారని చెప్పారు. ౖరైతు గెలవాలి వ్యవసాయం నిలవాలనేది చంద్రబాబు సంకల్పమని... రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు..

# ఎస్వీకేపి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పునః ప్రారంభం!


## కళాశాలకు పూర్వ వైభవం తీసుకొని వస్తామంటున్న యాజమాన్యం

**నమస్తే హైదరాబాద్ :** ఆర్య వైశ్యలకు ఆరాధ్య దైవమైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి పేరున సుమారు 6 దశాబ్దాల క్రితం పశ్చిమ ప్రకాశం కేంద్రమైన మార్కాపురం పట్టణంలో ఏర్పాటు చేయబడి ఎందరో నిరుపేదలకు విద్యతో బాటు విజ్ఞానాన్ని అందించిన ఎస్వీకేపి డిగ్రీ కళాశాలకు మరలా పూర్వ వైభవాన్ని తీసుకొని వచ్చేందుకుయాజమాన్యం ఇటీవల కాలంలో చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ కాలంలో ప్రాభవాన్ని కోల్పోయి చివరికి మూతపడిన ఈ కళాశాలను తిరిగి ప్రారంభించెందుకు సంకల్పంచిన యాజమాన్యం పూర్వ విద్యార్థులు,పుర ప్రముఖులు, సంఘ పెద్దలతో చర్చించిన తరువాత 2025-26 విద్యా సంవత్సరం లో పునః ప్రారంబించెందుకు వీలుగా విద్యా శాఖ ఉన్నంతధికారులను, యూనివర్సిటీ అధికారులను కలుసుకొని తమ సంశిద్దతను వ్యక్తం చేయడం, అందుకు అధికారులు ఒప్పుకోవడం వంటివి చక చకా జరిగి పోయాయి.దీనితో సదరు కళాశాలను పునః ప్రారంభం చేసే అవకాశం ఏర్పడింది.ఇందులో భాగంగా సోమవారం ఉదయం 11.45 లోపు దశమి రోజున యాజమాన్యం ప్రతినిధులు అందుబాటులో ఉన్న పుర ప్రముఖులు,విద్యా వంతులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది,ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశలను పొందిన విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.వివరాలలోకి వెళితే.... మార్కాపురం పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లను పునః ప్రారంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సకల నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు యక్కలి శ్రీనివాసరావు, యక్కలి కాశీ విశ్వనాథం తదితరులు వంశ పారంపర్య అధ్యక్షులుగా వ్యవహరిస్తు ఉన్నారని పేర్కొన్నారు.విద్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మార్కాపురం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్ అండ్ సైన్స్ కామర్స్ కళాశాల ( ఎస్వీకేపి



కళాశాల)ను 1967వ సంవత్సరం లో ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి ఎస్ వి కే పి కళాశాలలో విద్య నభ్యసించిన కళాశాల పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించారని ఆయన తెలియ జేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లను పునః ప్రారంభిస్తున్నట్లు విద్యార్థుల కారతాల ధ్వనుల మధ్య తెలిపారు. అతి తక్కువ ఫీజులతో డిగ్రీ చదవాలని అనుకునే ఈ ప్రాంతంలో ఉన్న ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ల కోసం కళాశాల కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలని సకల. నరసింహులు విజ్ఞప్తి చేశారు. ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు రామడుగు కోటేశ్వరరావు, పెనుగొండ కేశవరావు, రిటైర్డ్ అధ్యాపకులు, సూపరింటెండెంట్ చల్లా రవి, ఫిజికల్ డైరెక్టర్ మిరియాల నాసరయ్య, కమలా బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ మురళీ కృష్ణ తోబాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రసాద్ సార్ కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర, మాజీ ఏఎంసి దారపనేని




**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య సలహాదారు, విశ్రాంత ఎండివో చీమలమర్రి ప్రసాద్ రావు (84) భౌతికాయానికి సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరైన కీర్తిశేషులు పెద్దాయన ఇరిగినేని తిరుపతి నాయుడుకు ముఖ్య అనుచరులుగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ప్రసాద్ సార్ సపరిచితులని ప్రసాద్ సార్ సేవలు నియోజకవర్గంలోని ప్రజలందరికీ చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వాసవి సముదాయక సత్రాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కౌన్సిలర్ దేవకి రాజీవ్, మాజీ ఎంపీటీసీ షేక్ డిష్ జిలాని, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, సయ్యద్ నాయబ్ రసూల్, సిపిఐ రవి, హజరత్ అలీ, భూతల పల్లి కొండారెడ్డి, చెక్ పోస్ట్ ఫిరోజ్, జిలాని, రవి, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# ప్రజా విజ్ఞప్తుల ప్రజా పరిష్కార పరిష్కార వేదిక కార్యక్రమం

## పతాలేని ఆయా శాఖల అధికారులు

**నమస్తే హైదరాబాద్ :** రౌతు మెత్తకైతే గుర్రం మూడు కాళ్ళు నడిచిన సామె త మాదిరిగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాష్టముగాను ప్రవేశపెట్టిన కార్యక్రమము విఫలంమవుతుంది. ప్రజా విజ్ఞప్తుల ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి మండల శాఖ అధికారులు డు మ్మా కొడుతున్నారు. తహ శీ ల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి తమ సమస్యల పరిష్కారం కొరకు అర్జీదారులు వస్తుంటారు. తహాశీల్దార్ వి. లావణ్య, వెలుగు ఏపి ఏం సురేష్, హౌసింగ్ ఏఈ సోమవారం ఉదయం 11 గంటలకు కార్యక్రమానికి హాజరయ్యారు. నలుగురు, ఐదుగురు అధికారులు వచ్చినరిజిస్టర్ లో సంతకాలను చేసి ఒక గంట సేపు ఉండి వెళుతున్నారు. కొందరు అధికారులు అలా వచ్చి సంతకాలను చేసి ఇలా వెళ్తున్నారు. మరికొందరు అధికారులు కార్యక్రమానికి డు మ్మా కొడుతున్నారు. మొత్తం దాదాపు 20 శాఖల అధికారులు ఉన్నారు. తహాశీల్దార్ వి. లావణ్య తో సమస్యను ప్రస్తావించగా కార్యక్రమానికి గైర్హా జరవుతున్న అధికారులను గురించి ఆయా శాఖల అధికారులకు లేఖలను పంపిస్తామని చెప్పారు.



# గుర్రం వారి గృహప్రవేశం, పంచెల కార్యక్రమాల్లో పాల్గొన్న దారపనేని

**నమస్తే హైదరాబాద్ :** కీర్తిశేషులు గుర్రం నరసింహనాయుడు, శ్రీమతి రమణమ్మ దంపతుల కుమారుడు గుర్రం నాగార్జున, శ్రీమతి హరిత దంపతుల గృహప్రవేశం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని గుర్రం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన గుర్రం నాగార్జున శ్రీమతి హరిత దంపతుల కుమారులు చిరంజీవి నాగ లోకేష్, నాగ శశాంక్ ల పంచెల కార్యక్రమములో పాల్గొని చిన్నారులను దారపనేని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో దారపనేని కృష్ణ, నూతంగి వెంకటనారాయణ, మేడసాని చెన్నయ్య, శ్రీమతి లక్ష్మి దంపతులు, గుర్రం వారి కుటుంబ సభ్యులు, మేడసాని వారి కుటుంబ సభ్యులు, తక్కెళ్ళ పాటి వారి కుటుంబ సభ్యులు, ఏనుగంటి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గుర్రం నాగార్జున, హరిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



# సొసైటీ బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్న భాష్యం జగదీష్




**నమస్తే హైదరాబాద్ :** అమరావతి మండలం నరుకుళ్ళపాడు సొసైటీ కి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు వచ్చిన సందర్భంగా పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్యకార శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు , మరియు గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జి డి సి సి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు చేతుల మీదుగా సొసైటీ బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు అందుకున్న నరుకుళ్లపాడు సొసైటీ చైర్ పర్సన్ భాష్యం జగదీష్ , ఈ కార్యక్రమంలో మునుగోడు సొసైటీ చైర్పర్సన్ నాగోతు నాగార్జున అధికారులు తదితరులు ఉన్నారు

# సరిహద్దు దేశాలతో విద్యుత్ లైన్లు , వినియోగంపై ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్న -

**నమస్తే హైదరాబాద్ :**భారతదేశం విద్యుత్ లైన్లు కలిగివున్న ఇతర సరిహద్దు దేశాలు, విద్యుత్ సరఫరాలు, కేటాయించిన %-% వాడిన నిధులు, రాబడి, చెల్లింపు దిగుమతి తగ్గింపు చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు,మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయక మంత్రి, సరిపద్ నాయక్ సమాదానమిస్తూ

సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్ మయన్మార్ లతో బాగా ఉపయోగపడే విద్యుత్ లైన్లను భారతదేశం కలిగివున్నదని, నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ శ్రీ లంక దేశాలతో లైన్ల ఏర్పాటుకు ప్రణాళికలు చేయబడగా, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, సౌది అరేబియా సింగపూర్ లతో కొత్త లైన్లు ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. నిధులకు సంబందించి విద్యుత్ ప్రసారదారులు చూచుకుంటారని, ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించదని తెలిపారు. 2020-21 నుండి 2025-26 వరకు భూటానుతో 4990 మిలియన్ యూనిట్లు ఎగుమతి 37443 మి.యూ. దిగుమతి, బంగ్లాదేశ్ కు 41327 మిలియన్ యూనిట్లు ఎగుమతి జరిగిందని, నేపాలుతో 9666 మిలియన్ యూనిట్లు ఎగుమతి 5478 మి.యూ. దిగుమతి జరిగిందని మయన్మారుకు 47




మిలియన్ యూనిట్లు ఎగుమతి జరిగిందని తెలిపారు. సరిహద్దు దేశాలతో ఎగుమతి %-% దిగుమతి అనేది ఆయా సీజన్ల బట్టి మారుతుంటదని ఈ సర్దుబాటు విధానం వలన ఆయా ప్రాంతాలవారికి ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

# ప్రస్తుత రాజకీయాలు చూస్తుంటే బాధేస్తోంది

అమరావతి, ఆగస్ట్ 04: ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

# ఆర్జే టెక్నాలజీస్‌లో ప్రకాశం కళాశాల విద్యార్థులకు ఉద్యోగ విజయం




**నమస్తే హైదరాబాద్ :**,ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఐటీ సంస్థ ఆర్జే టెక్నాలజీస్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో విజయవంతంగా ఎంపికయ్యారు. సంస్థ రూ.3 లక్షల వార్షిక వేతనంతో "సాఫ్ట్‌వేర్ డెవలపర్" పోస్టులకు నియామకాన్ని చేపట్టింది.పరీక్ష విధానం మూడు దశలుగా జరిగింది %-% రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్ ఆర్ ఇంటర్వ్యూ. ఈ దశలన్నింటిలో తమ ప్రతిభను చాటిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో సైబర్ సెక్యూరిటీకు చెందిన నువ్వుల మనస, దుగ్గిరెడ్డి అపూర్వ, సిఎస్ఈకు చెందిన షేక్ సమ్రిన్, ఏఐకు చెందిన అన్నేం శివ భారతి ఉన్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ %-%"తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మకంతో మా కళాశాలలో చేర్పించారు. వారి ఆశలు నెరవేర్చే విధంగా పరిశ్రమల అవసరాల మేరకు విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నాం. ఎంపికైన విద్యార్థులకు అభినందనలు. ఇతర విద్యార్థులు కళాశాల మార్గదర్శకాలను పాటిస్తూ కష్టపడితే, మరిన్ని అవకాశాలు తప్పక లభిస్తాయి" అని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ "ఈ విజయాలు విద్యార్థుల నైపుణ్యానికి నిదర్శనం. ప్రతి ఒక్కరు లక్ష్యంతో ముందుకు సాగితే, మల్టీనేషనల్ కంపెనీల్లో స్థిరమైన భవిష్యత్తు సాధ్యం. ఎంపికైన విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు" అని అన్నారు. ఈ విజయానికితోడ్పాటినందించిన ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు ఎన్.ఎల్. సాహిత్య, సుమలత నల్లూరి, వైస్ ప్రిన్సిపల్ హరి బాబు, శాఖాధిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది అందరూ ఎంపికైన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

# జర్నలిస్టుల డిమాండ్స్ ను పరిష్కరించండి సారు..!

## జర్నలిస్ట్ డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు స్టేట్ ఐ-పిఆర్ జాయింట్ డైరెక్టర్ లకు వినతిపత్రం...!







**నమస్తే హైదరాబాద్ :** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఆగస్టు 4వ తేదీ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీ డాబాల్యూ జె ఎఫ్ ) పిలుపుమేరకు రాష్ట్ర సమాచార శాఖ అదనపు జాయింట్ డైరెక్టర్ స్వర్ణలత, డైరెక్టర్ కిరణ్ కుమార్ లకు మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శ కు వినతి పత్రాలను అందించారు ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు,పెన్షన్ చెల్లింపు,అక్రిడేషన్ జారీకి వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులను ప్రదానం చేయాలని కూడా ప్రస్తావించారు ఈ వినతిపత్రంలో. వృద్యాప్య జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హెూం నిర్మాణం తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కోరుతోంది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కలిమి శ్రీ,కృష్ణాజిల్లా మాజీ కార్యదర్శి ఖాజావలి,రాజు,చొప్పా రాఘవేంద్ర శేఖర్,వై డి ఆనంద్, మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సల్మాన్ , ప్రధాన కార్యదర్శి వీసం సురేష్ బాబు , ఉపాధ్యక్షులు పల్లెటి కాంతారావు, సహాయ కార్యదర్శి చింతకాయల రాంబాబు, కార్యవర్గ సభ్యులు ఆవుటి బాబు, మురళి, మంతెన శ్రీనివాస్ తదితరులు ఈ కారిక్రమంలో పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్** రాష్ట్ర కార్యనిర్వాహక కార్యాదర్శి యెల్లినేడి రామస్వామి గారి జన్మదిన సందర్భంగా. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన గుంటూరు మాజీ మేయర్ శ్రీ కన్నా నాగరాజు సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు

# చిన్నారికి సర్ప్రైజ్ ఇచ్చిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్** సిఎండి న్యూస్ చైర్మన్ చిలకపాటి మధుబాబు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమం పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి - నారాయణ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారికి సర్ప్రైజ్ బహుమతిని ఆయన చేతుల మీదుగా అందజేశారు. చిన్నారికి ఆనందానికి హద్దులేకుండా పోయింది.

# గుంజ గంగారావు కి నంది అవార్డు పురస్కారం







**నమస్తే హైదరాబాద్** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండల తెలుగుదేశం పార్టీ బీసీల ముద్దుబిడ్డ, మండల బిసి సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు కి కరోనా సమయంలో సినీ ఆర్టిస్టులకు, మరియు జబర్దస్త్ ఆర్టిస్టులకు తన బృందంతో కలిసి ఉచిత సోషల్ సర్వీస్, సామాజిక సేవ నిర్వహించినందుకు తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ లో గల హరిహర కళాభవన్ లో తెలంగాణ అడిషనల్ డీజీపీ కె. రామదాసు తేజో వర్తులు మరియు, తెలుగు సినీ కళాకారుల టీవీ అధినేత ఫౌండర్, సీఈవో సిరాజుద్దీన్ చేతుల మీదుగా ఉత్తమ నంది అవార్డు పురస్కారం గంగారావు అందుకున్నారు

కరోనా సమయము నుంచి ఇప్పటివరకు గంగారావు సినీ కళాకారులకు ఆర్టిస్టులకు సోషల్ సర్వీస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందని, సేవ చేయటంలో ఆత్మ తృప్తి కలదని అన్నారు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు భగవంతుడు దయతో అందరూ బాగుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో జి ఆర్ యాక్టింగ్ స్కూల్ అధినేత, కేవై. గిరిరాజు, జబర్దస్త్ చిట్టిబాబు, రాము, హీరోయిన్ సింధూ, బెల్లంకొండ గ్రామ జనసేన పార్టీ ప్రెసిడెంట్ ఏసు పాదం, వెంకటగిరి, నితీష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# ప్రస్తుత రాజకీయాలు చూస్తుంటే బాధేస్తోంది

అమరావతి, ఆగస్ట్ 04: ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు.ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. విద్య శాఖ మంత్రిగా పని చేసే సమయంలో.. అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు.

తెలుగు భాషా సంస్కృతికి పని చేసిన వ్యక్తి ఆయన అని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. మండల కృష్ణారావు లక్షణాలు కుమారుడు మండల బుద్ధ ప్రసాద్‌కి కూడా వచ్చాయని ప్రశంసించారు. దేశంలో కుటుంబ వ్యవస్థ ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు.

అమెరికాలో తెలుగు వారి తలసరి ఆదాయం ఆ దేశం కంటే ఎక్కువ వస్తుందని చెప్పారు. అమెరికాలో ఇండియన్స్‌కి ఉద్యోగాలు ఇవ్వొద్దంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాత్కాలింగా చెప్పినా.. మనం లేకపోతే వాళ్లకి పనులు జరగవని వివరించారు. మన అవసరాలు వాళ్లకు ఉన్నాయి ఇవి మర్చిపోతున్నారన్నారు.

ఒకప్పుడు బిల్ గేట్స్ ఒక మాట అన్నారు... ప్రభుత్వం ఆంక్షలు పెడితే తాను ఇండియా వెళ్లి కంపెనీ పెడతానని చెప్పి.. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ కంపెనీ స్థాపించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.




# ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం నియోజకవర్గ వ్యాప్తంగా.....

**విద్య - వైద్యం - ఉపాధి**
**రంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తాము....**
**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ...**




**నమస్తే హైదరాబాద్** సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్.మీ ఆరోగ్యం - మా బాధ్యత ప్రతి గ్రామంలో సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్.
ప్రతి ఇంటికి ఆరోగ్యం.
ఆరోగ్యవంతమైన కల్వకుర్తి లక్ష్యంగా సుంకిరెడ్డి కార్యాచరణ.నియోజకవర్గంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో
గ్రామ,గ్రామాన ఏర్పాటు చేయనున్న..
"సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్"లను..ఉద్దేశించి
వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఆరోగ్యవంతమైన కల్వకుర్తికై ప్రతి గ్రామానికిసుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు.మా ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం నియోజకవర్గ వ్యాప్తంగా.
విద్య - వైద్యం - ఉపాధి
రంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళు న్నామని, మా సంకల్పం ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ప్రాథమిక వైద్యసేవలు ఉచితంగా అందుబాటులో ఉంచి, ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా
చూడాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలియజేస్తూ, మేము ఏర్పాటు చేస్తున్న సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లను ప్రముఖ వన్ మెడి హబ్ అనే సంస్థతో కలిసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని.ఈ సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు.
ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్యసేవలను అందించడం,
పెద్ద పెద్ద వ్యాధులను ముందుగా గుర్తించి,వాటిని అడ్డుకోకునే,సూచనలు సలహాలు,
ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆరోగ్యం పై అవగాహన కల్పించి,వారిని చైతన్య పరచడం,సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ముఖ్యంగా.
ఆధునాతన టెక్నాలజీ తో రూపొందించిన వన్ మెడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150 పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని,ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని,ముఖ్యంగా లివర్ కి సంబంధించి బిల్రుబిన్,కిడ్నీలకు సంబంధించి క్రియాటిన్,గుండెకు సంబంధించి కొలెస్ట్రాల్ మరియు కాల్షియం, యూరియా,షుగర్ మొదలగు టెస్ట్ లను ఉచితంగా మారుమూల గ్రామాల ప్రజలకు అందించి,వారికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు.మా మొదటి క్యాంప్ ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ఈనెల 6వ తారీఖు బుధవారం రోజున ప్రారంభించబోతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో...
వన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్,
వెల్దండ సీనియర్ నాయకులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సినిమా




## నాగార్జునతో వర్కింగ్ జీవితంలో మర్చిపోలేనన్న సూపర్ స్టార్

రజినీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కూలీ. ఆగస్టు 14న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ లో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నారు. అలాగే నాగార్జున ఈ సినిమాలో విలన్ గా కనిపించనున్నారు. అలాగే ఈ సినిమాలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, సత్య రాజ్, శ్రుతిహాసన్ ఇలా చాలా మంది నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ ఈవెంట్ లో సూపర్ స్టార్ రజినీకాంత్ ఓ వీడియో ద్వారా మాట్లాడారు.వీడియో ద్వారా సూపర్ స్టార్ మాట్లాడుతూ.. తెలుగులో అదరగొట్టారు. తెలుగు సినిమా ప్రేక్షకులకు నమస్కారం. నేను ఇండస్ట్రీకి వచ్చి 50ఏళ్లు. తెలుగులో రాజమౌళి ఎలానో తమిళ్ లో లోకేష్ కనగరాజ్ అలా.. ఆయన చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్. ఈ సినిమాలో చాలా మంది స్టార్స్ నటిస్తున్నారు. అమీర్ ఖాన్ ఈ సినిమా స్పెషల్ గెస్ట్ గా నటిస్తున్నారు. అన్నిన్నిటికంటే పెద్ద సర్ ప్రైజ్ ఏంటంటే ఈ సినిమాలో కింగ్ నాగార్జున విలన్ గా నటిస్తున్నారు. కథ విన్నప్పుడు నేనే విలన్ గా చేయాలనీ అనుకున్నా.. అంత పవర్ ఫుల్ పాత్ర అది. అయితే కూలీ సినిమాలో విలన్ ఎవరు నటిస్తారా అని అనుకున్నా.. లోకేష్ వచ్చి నాగార్జున చేస్తున్నారు అని అన్నారు నేను షాక్ అయ్యాను.నాగార్జున చేస్తున్నారు అని చెప్పడంతో నేను షాక్ అయ్యా.. 33 ఏళ్ల క్రితం నాగార్జునతో ఓ సినిమా చేశా.. అప్పుడు నాగ్ ఎలా ఉన్నారో ఇప్పుడూ అలానే ఉన్నారు. ఆయన గ్లామర్, ఫిట్ నెస్ చూసి ఆయనను అడిగాను .. ఇలా ఎలా ఉండగలరు అని.. ఆయన సింపుల్ గా వర్కౌట్స్ చేస్తాను. స్విమింగ్ చేస్తా.. అలాగే మా నాన్న గారి జీన్స్ అని చెప్పారు .. వీటితో పాటు నేను ఏదీ మనసులోకి తీసుకొను అని అన్నారు. అది ఆయన సీక్రెట్. నాగార్జున గారితో గడిపిన రోజులను నేను లైఫ్ లో మర్చిపోలేను, మీతో మాట్లాడింది, మీ సలహాలు నేను లైఫ్ లో మర్చిపోలేను అన్నారు రజినీకాంత్. విలన్ గా అదరగొట్టేశాడు నాగ్. నేను కూడా ఇలా చేయలేను అనిపించింది. బాషా సినిమాలో ఎలాగైతే ఓ ఆంటోని పాత్ర ఉంటుందో, నాగ్ పాత్ర కూడా అలానే ఉంటుంది. అలాగే ఈ సినిమాలో అందరూ అద్భుతంగా నటించారు. ఈ సినిమా బాగా ఆడాలి, మీరు ఆడించాలి అని అన్నారు సూపర్ స్టార్.



## లైట్ తీసుకుంటారు.. కానీ, అవన్నీ క్యాన్సర్ లక్షణాలేనట.. బీ అలర్ట్..



క్యాన్సర్ అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ప్రధాన కారణాలలో ఒకటి జన్యుశాస్త్రం.. మరొకటి జీవనశైలి. క్యాన్సర్ మూలకాలు ప్రతి వ్యక్తి శరీరంలో ఉంటాయి. జన్యుపరమైన కారణాలు.. జీవనశైలి కారణంగా ఇవి ఎక్కువగా ప్రభావితమవుతాయి. క్యాన్సర్ ప్రారంభంలో కొన్ని కారణాలు ఉద్భవిస్తాయి.. వీటిని విస్మరించకూడదు. క్యాన్సర్ ప్రారంభంలో ఎలాంటి లక్షణాలు బయటపడతాయి.? వైద్యనిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ విషయాలను తెలుసుకోండి..

క్యాన్సర్ శరీరంలో ఎక్కడైనా రావచ్చు. తరచుగా క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను సాధారణమైనవిగా భావిస్తారు.. అందుకే.. వాటిని పెద్దగా పట్టించుకోకుండా విస్మరిస్తుంటారు. అయితే, ఈ లక్షణాలను గుర్తించి చికిత్సను ప్రారంభంలోనే ప్రారంభిస్తే, క్యాన్సర్ అభివృద్ధి చెందకుండా, పెరగకుండా నిరోధించవచ్చు. ప్రారంభ దశలోనే క్యాన్సర్‌కు పూర్తి చికిత్స అందుబాటులో ఉంది. అయితే, నిర్లక్ష్యం, తగినంత వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్ల, భారతదేశంలో క్యాన్సర్ తరచుగా రెండవ లేదా మూడవ దశలో గుర్తించబడుతుంది. ఆ తర్వాత క్యాన్సర్ చికిత్స కష్టమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు

శ్రీ జగన్నాథ్ ధర్మార్థ్ ఛారిటబుల్ క్యాన్సర్ హాస్పిటల్ సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రిషి గుప్తా మాట్లాడుతూ.. శరీరంలోని వివిధ ప్రదేశాలలో సంభవించే క్యాన్సర్‌లో అనేక రకాల లక్షణాలు బయటపడతాయని చెప్పారు. తరచుగా అనేక రకాల క్యాన్సర్‌ల ప్రారంభ లక్షణాలు ఒకే విధంగా ఉంటాయన్నారు. నిరంతర దగ్గు, ఆకస్మికంగా బరువు తగ్గడం, శరీరంలో గడ్డలు, చర్మంలో మార్పులు, జీర్ణ లేదా మూత్ర వ్యవస్థలో ఏవైనా మార్పులు అనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.ఈ లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించండి..

ఇది కాకుండా, మీరు రెండు వారాలకు పైగా దగ్గుతో బాధపడుతున్నా.. లేదా మీ గొంతు మారినా.. మీరు ఎటువంటి ప్రయత్నం లేకుండా బరువు తగ్గుతుంటే. శరీరంలోని ఏ భాగంలోనైనా గడ్డ లేదా వాపు అనిపిస్తే%ౌ% విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా మీరు అలసిపోయినట్లు అనిపిస్తే.. ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా శరీరంలోని ఏ భాగంలోనైనా మీకు నొప్పి అనిపిస్తే.. మీకు ఆహారం మింగడంలో ఇబ్బంది ఉంటే.. మీకు ఆకలిగా అనిపించకపోవడం.. మీకు ఈ లక్షణాలలో ఏవైనా అనిపిస్తే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేసుకోవాలి.

క్యాన్సర్‌కు కారణాలు ఏమిటి?

శరీరంలోని ఏ భాగంలోనైనా కణాలు అనియంత్రితంగా పెరగడం ప్రారంభించినప్పుడు క్యాన్సర్ వస్తుందని డాక్టర్ రిషి గుప్తా వివరించారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. మద్యం సేవించడం, ధూమపానం, శుద్ధి చేసిన పిండిని అధికంగా తీసుకోవడం, చాలా సందర్భాలలో క్యాన్సర్ జన్యుపరంగా కూడా సంభవిస్తుంది. భారతదేశంలో చాలా క్యాన్సర్ కేసులు చివరి దశలో ఉండటం ఆందోళన కలిగించే విషయం.. దీనికి కారణం ప్రజలు దాని లక్షణాలను విస్మరించడమే.. అని డాక్టర్ రిషి గుప్తా పేర్కొన్నారు.

## డయాబెటిస్ ఉన్నవారు కాఫీ తాగొచ్చా? బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగే ఛాన్స్ ఉందా..



చాలా మందికి వేడి వేడిగా ఘుమఘుమలాడే కప్పు కాఫీ తాగందే రోజు ప్రారంభంకాదు. ఇక రోజు మొత్తంలో ఆఫీసుల్లో, స్నేహితులతో కలిసినప్పుడు, మీటింగ్స్.. ఇలా సందర్భం ఏదైనా కాఫీ రుచులను ఆస్వాదించడానికి ఉవ్విళ్లూరుతుంటారు. కొంతమందికి, కాఫీ కేవలం పానీయం కాదు. ఇది ఓ రకమైన జీవనశైలి. కాస్త అలసటగా ఉన్నా.. కప్పు కాఫీతాగారంటే మంత్రమేసినట్లు చిటికెలో శక్తి పుంజుకుంటారు. కానీ ఇలా ప్రతిరోజూ కాఫీ తాగే అలవాటు ఆరోగ్యంపై ఏ విధంగా ప్రభావం చూసుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ప్రతిరోజూ కాఫీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఎలా ప్రభావితం అవుతాయో, డయాబెటిక్ రోగులు కాఫీ తాగవచ్చా లేదా అనే విషయాలు ఇక్కడ తెలుసుకుందాం..

కాఫీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందా?

కాఫీలో కెఫిన్ ఉంటుందనేది సంగతి అందరికీ తెలిసిందే. కొన్ని అధ్యయనాలు (మాయో క్లినిక్, వెబ్ఎమ్‌డి) కెఫిన్ రక్తంలో చక్కెర స్థాయిలను తాత్కాలికంగా పెంచుతుందని వెల్లడించాయి. ఎందుకంటే కెఫిన్ అడ్రినలిన్ వంటి ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది. ఇది చక్కెరను ప్రాసెస్ చేసే కణాల సామర్థ్యాన్ని తాత్కాలికంగా తగ్గిస్తుంది. ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అంటే మీ శరీర కణాలు ఇన్సులిన్ హార్మోన్‌కు తగిన విధంగా స్పందించవు. ఇది కొంచెం గందరగోళంగా అనిపించవచ్చు. కెఫిన్‌తో పాటు కాఫీలో యాంటీఆక్సిడెంట్లు, మెగ్నీషియం వంటి ఇతర బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. ఈ మూలకాలు శరీరంలో మంట స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. మరికొన్ని అధ్యయనాలు ఇది దీర్ఘకాలికంగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందని వెల్లడించాయి.

బ్లాక్ కాఫీ %జం% చక్కెర కాఫీ

మీరు తాగే కాఫీ రకాన్ని బట్టి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కాఫీలో చక్కెర, క్రీమ్ లేదా ఫ్లేవర్డ్ సిరప్‌లను జోడించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఖచ్చితంగా పెరుగుతాయి. కానీ చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగితే.. అందులో కేలరీలు, కార్బోహైడ్రేట్లు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే నిపుణులు బ్లాక్ కాఫీ మంచి ఎంపిక అని అంటున్నారు. అయితే ప్రతి వ్యక్తి శరీరం కెఫిన్‌కు భిన్నంగా స్పందిస్తుంది. కొంతమందికి, కెఫిన్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. మరికొందరికి ఇది అస్సలు ప్రభావితం చేయకపోవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు కాఫీ తీసుకునే సమయం, పరిమాణం గురించి మరింత జాగ్రత్తగా ఉండాలి. అందుకే నిపుణులు కాఫీ తాగేటప్పుడు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతుంటారు. డయాబెటిస్ ఉన్నవారు చక్కెర, పాలతో చేసిన కాఫీని తాగకపోవడమే మంచిది. బదులుగా బ్లాక్ కాఫీ తాగవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ఏ విధంగానూ ప్రభావితం చేయదు. కానీ గుర్తుంచుకోండి.. డయాబెటిస్ ఉన్నవారు కాఫీని మితంగా తాగాలి. ఎందుకంటే అధిక కెఫిన్ నిద్రను ప్రభావితం చేస్తుంది.

## గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో టీమిండియా..



టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ పగ్గాలు చేపట్టిన తర్వాత భారత క్రికెట్ జట్టు ప్రదర్శన వైవిధ్యంగా ఉంది. అతని వ్యూహాలు వైట్-బాల్ క్రికెట్ (టీ20లు, వన్డేలు)లో అద్భుతమైన ఫలితాలను ఇవ్వగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం జట్టు సవాళ్లను ఎదుర్కొంటోంది. ఆటగాడిగా రెండు ప్రపంచ కప్‌ల విజయంలో కీలక పాత్ర పోషించిన గంభీర్, కోచ్‌గా కూడా అదే విజయాన్ని పునరావృతం చేస్తాడని అభిమానులు ఆశించారు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును 2024లో విజేతగా నిలిపిన తర్వాత, గంభీర్ భారత జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు.

గంభీర్ కోచింగ్‌లో భారత జట్టు టీ20 ఫార్మాట్‌లో అసాధారణమైన ప్రదర్శన చేసింది. సౌత్ ఆఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌ను 4-0తో గెలుచుకోవడం, ఆ తర్వాత టీ20 ప్రపంచకప్‌లో అజేయంగా నిలిచి టైటిల్ గెలవడం అతని వ్యూహాత్మక ఆలోచనలకు నిదర్శనం. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీ20లకు దూరమైనప్పటికీ, గంభీర్ యువ ఆటగాళ్లతో ఒక కొత్త, దూకుడుగా ఆడే జట్టును తయారు చేశాడు. మొత్తం 15 టీ20 మ్యాచ్‌లలో 13 గెలిచి, కేవలం రెండు మాత్రమే ఓడిపోయాడు. గంభీర్ ఆధ్వర్యంలో టీమిండియా టీ20లలో దాదాపు 90% విజయాల శాతాన్ని నమోదు చేసింది.

వన్డే ఫార్మాట్‌లో కూడా గంభీర్ కోచింగ్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. శ్రీలంకతో జరిగిన ద్వైపాక్షిక సిరీస్‌లో 2-0తో ఓటమి పాలైనప్పటికీ, జట్టు వెంటనే పుంజుకుంది. ఆ తర్వాత వరుసగా ఎనిమిది వన్డేల్లో గెలిచి, 2025 ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. గంభీర్ కోచ్‌గా ఇప్పటివరకు ఆడిన 11 వన్డేల్లో భారత్ 8 గెలిచి, 2 ఓడిపోయింది, ఒక మ్యాచ్ టై అయ్యింది. దీంతో వన్డేలలో అతని విజయాల శాతం 73%గా ఉంది.

వైట్-బాల్ క్రికెట్‌లో విజయాలు సాధించిన గంభీర్, టెస్ట్ ఫార్మాట్‌లో మాత్రం సవాళ్లను ఎదుర్కొంటున్నాడు. అతని పర్యవేక్షణలో భారత జట్టు స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 3-0తో దారుణమైన ఓటమిని చవిచూసింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్ 2-2తో డ్రాగా ముగిసినప్పటికీ, గంభీర్ కోచ్‌గా భారత్ ఇంకా ఒక్క టెస్ట్ సిరీస్ కూడా గెలవలేదు.

మొత్తం 15 టెస్ట్ మ్యాచ్‌లలో కేవలం 5 మాత్రమే గెలిచి, 8 ఓడిపోయింది. రెండు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. దీంతో టెస్టుల్లో అతని విజయాల శాతం కేవలం 33.33% మాత్రమే. టెస్ట్ క్రికెట్‌లో జట్టు ఆటతీరును మెరుగుపరచడం, సిరీస్ విజయాలు సాధించడం గంభీర్‌కు ముందున్న పెద్ద సవాలు. వైట్-బాల్ క్రికెట్‌లో చూపిన వ్యూహాత్మక చతురతను టెస్ట్ ఫార్మాట్‌కు కూడా వర్తింపజేయడానికి గంభీర్ ప్రయత్నిస్తున్నాడు. మొత్తంగా గంభీర్ కోచింగ్‌లో టీమిండియా ప్రదర్శన ఒక మిశ్రమ ఫలితాలను చూపుతోంది. లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో అతని వ్యూహాలు అద్భుతంగా పనిచేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్‌లో నిరూపించుకోవడానికి అతనికి ఇంకా సమయం ఉంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..